మండల వాసికి సీఎం రేవంత్‌రెడ్డి చెక్కు అందజేత

సీఎం రేవంత్‌రెడ్డితో చెక్కు అందుకుంటున్న ఆంజనేయులు

వంగూరు, జనవరి 5 : మండలంలోని తిప్పారెడ్డిపల్లికి చెందిన గోక మోళ్ల ఆంజనేయులు సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపిక య్యారు. దీంతో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన ఆంజనేయులుకు రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రైతుభరోసా అందిస్తాం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జనవరి 5 : రైతులకు మేలు జరిగేలా పథకాలు సాగుచేసే రైతులందరికీ రైతు భరోసా అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి చూపించామన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకున్నామని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12వేలు ప్రకటించడం రైతులు సంతోషపడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ లాంటి ప్రజాసంక్షేమ పథకాలకు ఆమోద ముద్ర వేయడంతో ప్రజలకు మరింత మేలు జరగనుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, రామనాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితమల్లేశ్ ఆలయ చైర్మన్ నర్సింహారావు, రాములు ఉన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

చారకొండ, జనవరి 5 : పేదలకు సీఎం ఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లి పడమటి తండాకు చెందిన కోర్రవత్ కోమిటి అనారోగ్యంతో బాధపడుతూ గతంలో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరకాస్తు చేసుకుంది. కాగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన మణెమ్మకు రూ.60వేలు, చిట్టికి రూ.16,500, గెల్వయ్యకు రూ.18వేలు, బుచ్చాలుకు రూ.26వేలు, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకుడు పాలాది బాలరాజు, నాయకులు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో జూపల్లి రాములు యాదవ్ సురేశ్, రాములు, కుమార్‌సింగ్, గోపి, దేవేందర్, గోపాల్, లక్ష్మణ్, రవి, జంగయ్య, సంజీవ, నిరంజన్, శ్రీను, కడారి జంగయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ బ్యాట్లు పంపిణీ

క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేస్తున్న నాయకులు

లింగాల, జనవరి 5 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఆదివారం క్రికెట్ క్రీడారులకు సగర సంఘం ఆధ్వర్యంలో టీషర్ట్స్, క్రికెట్ బ్యాట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మెద్చల్ జిల్లా కిసరలో తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 11 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న తెలిపారు. క్రీడా పోటీల్లో మండలం నుంచి పాల్గొనే 15మంది క్రీడాకారులకు రూ.15వేలు విలువ చేసే బ్యాట్లు, టీ షర్ట్స్ అందజేశామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతయ్య, జనార్దన్, సాయి, వెంకటస్వామి, లింగస్వామి, బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బైక్‌తో వైకుంఠ రథాన్ని ఢీకొని వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, జనవరి 5: తెలకపల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనంతో వైకుంఠ రథాన్ని ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని బల్మూర్ మండలం కొండాపల్లి గ్రామానికి చెందిన శీలం వెంకటయ్య(48) తెలకపల్లి నుంచి ద్విచక్ర వాహనంపై కొండాపల్లి వెళుతున్నాడు. ఈక్రమంలో లింగాల రోడ్డులో రైస్ మిల్లు వద్ద వైకుంఠ రథాన్ని ఢీకొట్టాడు.

దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS08ED-9567	AMAZE 1.5 S MT I-D TEC DIESEL 5 SEATER	2014

పై వాహనం తేది : 07-01-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు

మద్యం అమ్మకాలు

- కాంగ్రెస్ నాయకుల అండదండలతో విక్రయాలు
- పట్టించుకొని అధికారులు

అచ్చంపేటరూరల్, జనవరి 5 : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అచ్చంపేటలో మద్యం వ్యాపారులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండతో ఎమ్మార్పీ ధరలకంటే అధికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని మద్యం ప్రియులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని లింగాల రోడ్డులోని మణికంఠ మద్యం దుకాణంలో ఓ కంపెనీ బ్రాండ్‌కు చెందిన క్వార్టర్ మద్యం బాటిల్‌ను ఓ వ్యక్తి కొనుగోలు చేయడానికి రాగా ఎమ్మార్పీ కంటే రూ.5 అదనంగా డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. దుకాణంలో ఉన్న సిబ్బందిని సదురు బాధిత వ్యక్తి ఎమ్మార్పీ ప్రకారం మద్యం అమ్మకాలు నిర్వహించాలని, అదనంగా డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించగా తాము కొత్తగా వచ్చిన ప్రభుత్వంలోని వారందరిని మేనేజ్ చేసుకోవాలని క్వార్టర్ మద్యంపై రూ.5, ఆఫ్ బాటిల్‌కు రూ.10, ఫుల్ బాటిల్‌కు రూ.20 అదనంగా వసూలు చేస్తున్నామని, పై నుంచి కింది స్థాయి వరకు పంపకాలు జరిగి తమకు గిట్టుబాటు కావాలంటే అదనంగా వసూలు చేయడం తప్పదని, ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోవాలని హెచ్చరించినట్లు బాధితుడు పేర్కొన్నారు. తమకు అధిక వసూలుపై మద్యం విక్రయించాలని మద్యం సిండికేట్ వ్యాపారులు ఆదేశించారని మద్యం కొను గోలుకు వచ్చిన వారిని దబాయిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ఎక్సైజ్ ఎస్సై సతీశ్‌కుమార్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసి సామాజిక మాధ్యమం ద్వారా మద్యం కొను గోలు చేసిన క్యూర్ స్కాన్‌తో ఆన్‌లైన్ చెల్లింపు రిసిప్టు, బాటిల్ ఫొటోతో ఆధారాలను వాట్సప్ ద్వారా పంపించినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్ ఎస్సై సతీశ్‌కుమార్‌ను వివరణ కోరగా తాను బయట ఉన్నానని త్వరలో షాపులను తనిఖీ చేస్తానని పేర్కొన్నారు.

మద్యం షాపులో మద్యం బాటిల్స్

ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

- ఎస్పీ మధుకర్‌స్వామి
- సింగోటంలో మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్

సింగోటంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ మధుకర్ స్వామి

కొల్లాపూర్, జనవరి 5 : మారుతున్న పరిస్థితిల్లో ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ మధుకర్‌స్వామి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా సింగోటం గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో చాలా మార్పు వచ్చిందని గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఫాస్ట్ ఫుడ్‌కల్చర్ వచ్చిందన్నారు. గుండె, క్యాన్సర్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని 30 ఏండ్లు దాటిన మహిళలు ఖచ్చితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కోసమే ప్రతి సంవత్సరం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిమ్స్, కామినేని, ఎల్వీ ప్రసాద్ దవాఖానల నుంచి స్పెషలిస్టు డాక్టర్లు వచ్చి జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, న్యూరాలజీ, పల్మోనాలజీ, డెంటల్, కంటి విభాగాలతోపాటు, టూడీ, ఈసీహెచ్‌వో, ఈసీజీ, బోన్‌మారో డెన్సిటీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ మెడికల్ క్యాంప్‌ను సింగోటం గ్రామంతోపాటు సమీప గ్రామాల నుంచి ఐదువేల మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. మెడికల్ క్యాంప్‌లో ఒక వ్యక్తికి ఫిట్స్ రావడంతో డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి ప్రథమ చికిత్స చేశారు. మెడికల్ క్యాంప్‌లో అనారోగ్యంతో బాధపడు తున్న వారి వద్దకే ఎస్పీ మధుకర్‌స్వామి డాక్టర్లను తీసుకొని వచ్చి వైద్యం చేయించారు. స్పెషలిస్టు డాక్టర్లతో గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించినందుకు గ్రామస్తులు మధుకర్‌స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

గొల్లవాగు కత్వాను

చేపల చేరువుగా మార్చాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు

పెద్దాపూర్ శివారులో గల గొల్లవాగు కత్వా

ఉప్పునుంతల, జనవరి 5: మండలంలోని పెద్దాపూర్ సమీపంలోని గొల్లవాగు కతువను మత్స్యకారుల జీవనోపాధి కోసం చాపల చెరువుగా మార్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. గొల్లవాగు కత్వాను చేపల చెరువుగా మారిస్తే గ్రామంలోని మత్స్యకారులందరికీ ఉపాధి కలుగుతుందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి

రైతు భరోసాపై నిరసన తెలుపుతున్న సీపీఎం జిల్లా కమిటీ

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 5 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతు భరోసాపై రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం ముగిసి యాసంగి కాలం వచ్చినా ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా చెల్లించకుండా అనేక రకాల అడ్డంకులు కల్పిస్తూ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.15వేల చొప్పున రైతు భరోసా చెల్లించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతులను చేరదీసి పెద్దఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు, దేశ్యానాయక్, ఆంజనేయులు, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నర్సింహ, ఈశ్వర్, రామయ్య, మల్లేశ్, శంకర్‌నాయక్, శివవర్మ, అశోక్, నాగరాజు, దశరథం, బాలస్వామి, తారాసింగ్, సురేశ్ పాల్గొన్నారు.

శ్రీరామసేన వెల్ఫేర్ సొసైటీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

శ్రీరామసేన వెల్ఫేర్ సొసైటీ జిల్లా నూతన కార్యవర్గం

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఆదివారం జిల్లా కార్యవర్గం అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2025-26 గానూ గౌరవాధ్యక్షుడుగా ఖానాపురం శ్రీనివాసులు, కన్వీనర్‌గా భాస్కర్, అధ్యక్షుడిగా దాసరి గొల్ల నిరంజన్, జనరల్ సెక్రటరీగా శ్రీనివాసులు, కోశాధికారిగా పుల్లయ్య, న్యాయ సలహాదారుడుగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు మల్లేశ్, సత్యనారాయణ, శంకరయ్య, శ్రీనివాసులు, సైదులు ఉన్నారు. శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ జిల్లాలో సామాజిక, ఆధ్యాత్మిక, సాంఘిక సేవా కార్యక్రమాలు ప్రజా సమస్యలపై స్పందించనున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ ఉపాధ్యాయులతో 2001-02 బ్యాచ్ విద్యార్థులు

నారాయణపేటరూరల్, జనవరి 5: పేట జిల్లా కేంద్రంలోని ఓ కన్వెన్షన్‌లో పదో తరగతి 2001-02 బ్యాచ్‌కు చెందిన ఆదర్శ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ పాత జ్ఞాపకాలను నేమరు వేసుకొన్నారు.అలాగే వారు ఎవరెవరు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, రాఘవేందర్చారి, జనార్దన్, శశిధర్, సుదర్శన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సక్సేనా, శశికళ, శ్రీలత, రాజు, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున్‌తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్కు బయల్దేరిన ఏఐడీఆర్ఎం జిల్లా నాయకులు

ఇందిరా పార్కు వద్ద డీహెచ్‌పీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 5 : అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి చలో ఇందిరాపార్కు కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత సమస్యలపై నిత్యం పోరాటం చేసే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహాసభలను విజయవంతం చేయనున్నారు. బహిరంగ సభలో పాల్గొనుటకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి పెద్దకొత్తపల్లి, నాగర్‌కర్నూల్, తాడూరు, బిజినేపల్లి, తిమ్మాజిపేట మండలాల నుంచి డీహెచ్‌పీఎస్ జిల్లా, మండల నాయకులు వెళ్లారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి బంతి లక్ష్మీపతి, నాయకులు శివశంకర్, బండి శ్రీను, శ్రీనివాసులు, సురేశ్, శివకృష్ణ, కుర్మయ్య పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌ను

సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, జనవరి 5 : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనార్టీ విద్యావంతులైన యువతకు 4నెలలపాటు ఉచిత ఫౌండేషన్ కోర్స్ కింద గ్రూప్ 1,2,3,4, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్, ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి గోపాల్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్, సిక్కు, బుద్ధిస్ట్ నిరుద్యోగ యువత అవసరమైన సర్టిఫికెట్ కాపీలు దరఖాస్తుతో జతచేసి ఈనెల 17వ తేదీలోగా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, ఐడీహెచ్ భవనంలోని రెండో అంతస్తు రూమ్ నెంబర్ ఎస్-25లో అందజేయాలని సూచించారు. తప్పనిసరిగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో అందజేయాలని సూచించారు.

ప్రజలకు ఇచ్చిన

హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న చంద్రయ్య

కొల్లాపూర్ రూరల్, జనవరి 5 : కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సామాజిక నాయకుడు చంద్రయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ముందు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి శుభవార్త చెబుతుందని ఎదురు చూశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇప్పుడు అప్పుడు అంటూ పండుగల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారే తప్పా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ సామాజిక నాయకులు డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులు

అచ్చంపేటరూరల్, జనవరి 5 : రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో నల్లమల క్రీడాకారులు రాణించి సత్తా చాటారని జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 4 నుంచి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు రాణించి ఎనిమిది మంది పతకాలను గెలుచుకున్నారని ఆయన తెలిపారు. జిల్లా నుంచి 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. 30 ఏండ్ల విభాగంలో శివకుమార్ 5కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యమర్ త్రో లో రజత పతకం సాధించారని 35ఏండ్ల విభాగంలో రాందాస్ 5కిలోమీటర్ల విభాగంలో రజత పతకం, 10కిలోమీటర్ల పరుగు పందెం విభాగంలో రజత పతకం సాధించారని పేర్కొన్నారు. బాలరాజు 5కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం 40 ఏండ్ల విభాగంలో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్‌లో రజత పతకం, 45 ఏండ్ల విభాగంలో అనిల్‌కుమార్ 800పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కమలాకర్, జాయింట్ సెక్రటరీ పరశురాములు, రాజన్‌గౌడ్, కోశాధికారి భిక్షపతి, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు, సభ్యులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్వకుర్తి రూరల్, జనవరి 5 : మండలంలోని మార్చాల గ్రామంలో ఇటీవల కడారి సీతారాములు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, మల్లేశ్, మధన్‌మోహన్‌రావు, రాంరెడ్డి, లింగం, కిశోర్, నిజాం, తిరుపతయ్య, గణేశ్, రాజు, జంగయ్య ఉన్నారు.

తుమ్మెన్‌పేటలో తాగునీటి సమస్య

బల్మూరు, జనవరి 5 : మండలంలోని తుమ్మెన్‌పేట గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదన్ని గ్రామస్తులు ఆదివారం తెలిపారు. గ్రామంలో మిషన్‌భగీరథ ద్వారా కొంతమేరకు మాత్రమే నీళ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో నీటి సమస్య ఉన్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని, చాలా రోజులుగా సమస్య ఉందని, గ్రామంలో ట్యాంక్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.

యువ జర్నలిస్టు హత్య పిరికిపంద చర్య

అచ్చంపేటరూరల్, జనవరి 5 : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన యువ జర్నలిస్టు ముఖేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య అని టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందునాయక్ ఆదివారం ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. హత్య చాలా బాధాకరమని అవినీతి, అక్రమాలను వెలికితీసిన జర్నలిస్టు హత్య హేయమైనదని పేర్కొన్నారు. ముఖేశ్ నడిపే బస్తర్‌జంక్షన్ అనే యూట్యూబ్ ఛానల్ అక్కడి ప్రాంతంలో ప్రజల్లో ఆదరణ పొందిందన్నారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

విశ్వకర్మ మండల కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి, జనవరి 5 : మండల కేంద్రంలో అఖిల భారతీయ విశ్వకర్మ జాతీయ మహాసభ మండల కమిటీని ఆ సంఘం నాయకులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా చంద్రశేఖర్ చారి, మండల అధ్యక్షుడుగా మహేశ్‌చారి, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్ చారి, మండల ప్రధాన కార్యదర్శిగా నారాయణాచారి, సహాయ కార్యదర్శిగా రంగాచారి, కోశాధికారిగా మహేశ్ చారిలు ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్ చారి తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, జనవరి 5: ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వడ్డెమాన్‌లో ఆదివారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన చెన్నయ్య(44) ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. కుటుంబ సభ్యులు చూసే సరికే మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుడికి భార్య మైబమ్మతోపాటు ముగ్గురు సంతానం ఉన్నారు.

ఉన్నత విద్యాభివృద్ధికి కృషి

- ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 5 : రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఉన్నత విద్యలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రత్యేక కృషి జరుగుతున్నట్లు తెలిపారు. కొన్నిసంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టుల్లో రిక్రూట్‌మెంట్ ప్రక్రియకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతి మూడు సంవత్సరాలకు సిలబస్‌ను పునఃపరిశీలించడంపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సిలబస్ ప్రపంచీకరణకు అనుగుణంగా, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన చేస్తుండడంతో, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరచడానికి దోహదపడతాయన్నారు. సిలబస్ మార్పుల కోసం రెగ్యులేటరీ బాడీలను ఏర్పాటు చేసి, వారి సిఫారసుల ప్రకారం మార్పులు చేస్తామని తెలిపారు. విద్య, ఉద్యోగాల మధ్య ఉన్న సంబంధాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈనెల 7న నోవాటెల్ హోటల్‌లో 100 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జూన్, జూలై నెలల్లో ఉన్నత విద్యా గైడ్‌లైన్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, వాటిని యూనివర్సిటీలో అమలు చేయాలన్నారు. డిగ్రీ అడ్మిషన్లలో దోస్త్ పద్ధతి రద్దు చేసే విషయంపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ ఇంత వరకు ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని, దాని గురించి చర్చ కూడా జరగలేదన్నారు. సెట్ పరీక్షల కోసం పాత జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి రావడంపై చర్చించిన ఆయన కొత్త జిల్లా కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయ